క్లుప్తంగా

గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి: వంశీ ఆర్ట్స్, శుభోదయం గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 10న రచయిత భువనేశ్వరి మారేపల్లి రచించిన ×సౌందర్యలహరి(వి)జ్ఞాన పారిజాతాలు¶ గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధినేత వంశీ రామరాజు ప్రకటించారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్, సాహితీవేత్త పార్వతీశం, సీతా మహాలక్ష్మి, సాహితీవేత్తలు డాక్టర్ భారతి, సినీర చయిత సాయి మాధవ్ పాల్గొనున్నట్లు తెలిపారు. వర్ధమాన గాయకులతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అభినందన

చిక్కడపల్లి: త్యాగరాయగానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో గాయత్రి యతీంద్ర కళాపీఠం ఆధ్వర్యంలో ప్రముఖ గాయని రాజ్యలక్ష్మి భక్తి సంగీత విభావరి జరిగింది. ఆమె భగవద్గీతలోని కొన్ని శ్లోకాలతో పాటు గోదాదేవి తిరుప్పావై పాసురాలను గానం చేసి సభికులను అకట్టుకున్నారు. శ్రీవాణి, ప్రభావతి, మాధురి, వైష్ణవి, హనుమంతరావు, మోహన్‌కృష్ణ, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, రమాదేవీ తదితరులు భక్తి పాటలను పాడారు. ప్రముఖ గాయకుడు త్రినాథరావు పాల్గొని రాజ్యలక్ష్మి, గోవిందరావును ఈ సందర్భంగా అభినందించారు.

పుస్తకం బహూకరణ



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: విరసం ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య పాఠశాల సదస్సులో భాగంగా సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ప్రముఖ జర్నలిస్టు, రచయిత ఆకార్‌పటేల్ రచించిన 'అవర్ హిందూ రాష్ట్ర' తెలుగు అనువాదం 'మనహైందవ రాజ్యం' అనే పుస్తకాన్ని తెలంగాణ పబ్లికేషన్స్ ప్రచురణ కర్త కోయాచంద్రమోహన్, సీనియర్ జర్నలిస్టు సాధికులు, రచయిత ఆకార్‌పటేల్‌కు బహూకరించారు.

ఆత్మీయ సన్మానసభ

చిక్కడపల్లి: తెలుగునాట గొప్పగా వెలుగొందిన హరికథ కళాప్రక్రియను కాపాడుకోవాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రచయిత వెంకటశివుడు అన్నారు. తెలంగాణ హరికథ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో ఆత్మీయ సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జయరాములును సత్కరించారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి సహకారంతో ఈ హరికథా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భీష్మప్రతిజ్ఞ, హరికథను నారాయణదాసు చెప్పారు. సంఘ సభ్యులు నారాయణదాసు, ప్రసాద్, శ్రీరామ్‌భట్టర్, కాశీనాథ్, సుబ్రహ్మణ్యం, చిరంజీవచార్యులు, నాగమణి, నాగలక్ష్మి, సుశీల తదితరులున్నారు.

తల్లీ కూతుళ్ల అదృశ్యం



పుష్ప (ఫైల్)



సరస్వతి, అఖిల (ఫైల్)

నల్లకుంట: భర్తతో గొడవపడి పుట్టింటికి వచ్చిన ఓ ఇల్లాలు తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని ఇంటి నుంచి అదృశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. రాజేశ్వరి కుటుంబసభ్యులతో కలిసి అడిక్‌మెట్ వడ్డెర బస్తీలో నివసిస్తోంది. ఓ ప్రైవేటు స్కూల్‌లో ఆయాగా పనిచేస్తున్న పెద్ద కూతురు పుష్ప(30)కు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా కూతురు అల్లుడి మధ్య గొడవల కారణంగా ఇద్దరు కుమార్తెలు సరస్వతి(16), అఖిల(14)లను తీసుకుని పుట్టింటికి వచ్చింది. ఈనెల 6న రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇద్దరు కుమార్తెలను తీసుకుని పుట్టింటి నుంచి వెళ్లిపోయింది. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమార్తె ఇద్దరు మనుమరాళ్లు కనిపించడం లేదని రాజేశ్వరి శనివారం సాయంత్రం నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై చేయిచేసుకున్న కేసులో 10 రోజుల జైలు



పి.లక్ష్మయ్య (ఫైల్)

చిక్కడపల్లి: భార్యపై చేయి చేసుకున్న కేసులో భర్తకు 10 రోజుల జైలు శిక్ష పడింది. ఈ ఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సంజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌లింగంపల్లికి చెందిన పి.లక్ష్మయ్య(50) ఈ నెల 6 న మద్యం మత్తులో భార్యపై చేయిచేసుకోవడంతో పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడిని 5వ స్పెషల్ ఎంఎం కోర్టు ఎదుట హాజరుపరచగా జడ్జి 10 రోజుల సాధారణ జైలు శిక్షను విధించారన్నారు. నేరం చిన్నదైనా సహించే ప్రసక్తే లేదని సీఐ స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: మణియార్ పట్టి బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీటి తదితర సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులకు సూచించారు. శనివారం కాచిగూడ డివిజన్‌లో ఆయన జలమండలి అధికారులు సిబ్బందితో కలిసి పర్యటించారు. పార్టీ నేతలు దిడ్డి రాంబాబు, భీష్మదేవ్, డాక్టర్ బద్దుల ఓంప్రకాష్‌యాదవ్, కె.సదానంద్, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, జలమండలి మేనేజర్ గాజుల భావన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ యాదవ్ తదితరులున్నారు.

తాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించాలి

చిక్కడపల్లి: డివిజన్‌లో తాగునీటి సరఫరాలో లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ వాటర్ బోర్డు అధికారులకు సూచించారు. ఉల్లిగడ్డ బస్తీతో పాటు పరిసర ప్రాంతాల్లో లోప్రెషర్, కలుషిత నీటి సరఫరాతో ఇబ్బందులు పడుతున్నామని బస్తీ వాసులు ఆమెకు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ శనివారం ఆయా బస్తీల్లో వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌లతో కలిసి పర్యటించి వాటర్‌వర్క్స్ సిబ్బందితో పాటు నల్లా కనెక్షన్ నీటి సరఫరాను పరిశీలించారు.

- లో ప్రెషర్ కారణంగా తాగునీటితో పాటు కలుషిత నీరు సరఫరా అవుతోందన్నారు. దీంతో పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఫిర్యాదు చేశామని స్థానికులు కార్పొరేటర్‌కు వివరించారు. ఆమె మాట్లాడుతూ.. నీటి సరఫరాలో లో ప్రెషర్ సమస్య పరిష్కారంతో పాటు కలుషిత నీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. తక్షణ చర్యలు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీవరేజ్ లైన్ ఓవర్‌ఫ్లో అవుతున్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని వెంటనే బాగు చేయాలన్నారు. బీజేపీ నాయకులు వినయ్, రత్నసాయిచంద్, సాయికుమార్, ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతుడే సంపన్నుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సంపూర్ణ ఆరోగ్యవంతుడే అధిక సంపన్నుడని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ 28వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలని సూచించారు. పార్కు అభివృద్ధికోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్పొరేటర్ రవిచారి, క్లబ్‌అధ్యక్షుడు పాండయ్య, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవీంద్ర, నాగభూషణం, సునితారెడ్డి, రాజేంద్రప్రసాద్‌గౌడ్, ఆనంద్, దామోదర్‌రెడ్డి, మురళీకృష్ణ, అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, కిషన్‌రావు, బబ్లూ, రఫీఅహ్మద్ తదితరులున్నారు.

సమాజాన్ని చైతన్య పరిచే రచనలు అవసరం



చిక్కడపల్లి: సమాజాన్ని చైతన్య పరిచే రచనలు మరిన్ని రావాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి అన్నారు. కామన్ డయాస్, తెలుగురాజ్యం సంస్థల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం చిక్కడపల్లిలోని వట్టికోట ఆళ్వారుస్వామి నగర కేంద్ర గ్రంథాలయంలో నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు. బాలగంగాధరయ్య రచించిన పేదల బతుకులు నవల ఆవిష్కరణ సభ నిర్వాహక సంస్థల వ్యవస్థాపకులు తంగెళ్లపల్లి కనకాచారి, గోపరాజు రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రసన్నరామ్మూర్తి మాట్లాడుతూ.. సమాజం పట్ల ప్రతి ఒక్కరికి బాధ్యత పెంచేలా రచనలు చేయాలని రచయితలను కోరారు. చామర్తి వాణీశ్వరశాస్త్రి, తిరుమల వెంకటస్వామి, శివరామ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్

కవాడిగూడ: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలన అవినీతి అసమర్థ పాలనపై ప్రజలను చైతన్యం చేసేందుకు సంక్రాంతి పండగ అనంతరం బీజేపీ పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల గ్రామాల్లో సమీకరణ సమావేశాలు నిర్వహించి పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు. ముషీరాబాద్‌లోని మమ్మదీయ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం ఆధ్వర్యంలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ సిద్ధంగా ఉందని రాష్ట్రంలో 90 స్థానాలు అన్ని పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించేలా అధిష్టానం దృష్టి సారించిందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 18 కోట్ల మంది పార్టీ సభ్యత్వం ఉందన్నారు. కార్పొరేటర్లు సుప్రియా నవీన్‌గౌడ్, కె.రవిచారి, పావనివినయ్‌కుమార్, రచనశ్రీ, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సీకే. శంకర్‌రావు, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, రాష్ట్ర నాయకులు ప్రవీణ్‌చంద్ర, సదానంద్‌ముదిరాజ్, నందు, రాష్ట్ర నాయకులు సూర్యనారాయణశర్మ, శేషసాయి, శివాజీ తదితరులున్నారు.

ముగిసిన అర్చక ఆగమ పరీక్షలు



కాచిగూడ/చిక్కడపల్లి: దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చక, ఆగమ పరీక్షలు కాచిగూడలోని తుల్జాభవన్‌లో రెండు రోజుల పాటు జరిగాయి. రెండురోజుల పాటు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని పరీక్షల నోడల్ ఆఫీసర్ బాలాజీ ప్రకటించారు. మొత్తం 186 మంది అభ్యర్థులకు 156 మంది హాజరయ్యారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు, తహశీల్దార్ సునిత, కార్యనిర్వహణాధికారులు, కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం అర్చక ఆగమ పరీక్షలు-2023 జరిగాయి. 53 మందికి ఓరల్ టెస్ట్, 142 మందికి వ్రాత పరీక్షతో పాటు ఓరల్‌టెస్ట్ నిర్వహించారు. మొత్తం 182 మంది అభ్యర్థులకు 142 మంది హాజరై పరీక్షలు రాశారు. అంజనారెడ్డి నోడల్ అధికారిగా, దేవనాథం, లక్ష్మారెడ్డి, వేణుగోపాల్ తదితర వివిధ దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లుగా పరీక్షలను పర్యవేక్షించారు.



కాచిగూడ తుల్జాభవన్‌లో పర్యవేక్షిస్తున్న నోడల్ ఆఫీసర్ బాలాజీ

డైరీ ఆవిష్కరణ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఈనెల 8న తెలంగాణ రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, కేలండర్‌ను ఉస్మానియా యూనివర్సిటీలోని ఆంధ్ర మహిళాసభ కళాశాలలో ఆవిష్కరిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, అసోసియేట్ సెక్రటరీ ఐలయ్యలు ప్రకటించారు. ముఖ్య అతిథిగా ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవిందర్ హాజరవుతారని సమాచారం.

వినతిపత్రం అందజేత



అంబర్‌పేట: పార్కు స్థలంలో ఆట స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌కు విన్నవించారు. శనివారం అంబర్‌పేట డివిజన్ సునార్‌బౌలీలో నిరుపయోగంగా ఉన్న పార్కును ఆటస్థలంగా మారిస్తే స్థానిక పిల్లలకు ప్రయోజనం ఉంటుందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సహకారంతో ఆటస్థలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారన్నారు. స్థానికులు మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ బీసీ సంక్షేమ సంఘం ఇన్‌చార్జ్‌గా రామారావు



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్: హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లికి చెందిన రామారావును బీసీ సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ భవన్‌లో శనివారం సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య రామారావుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం రావడమే సంఘం లక్ష్యమని దీనికి బీసీలంతా ఒక్కటై ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గాదె గుణసాగర్, శివ, రాజ్‌కుమార్, సతీష్, సుధాకర్, మల్లేష్, నిఖిల్ తదితరులున్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పెంచాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

అంబర్‌పేట: రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛన్‌దారుల కంటే అధ్వానంగా భావితర పౌరులకు విలువలేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. బీసీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బీసీల పోరుయాత్ర శనివారం అంబర్‌పేట, 6నెంబర్, బతుకమ్మ కుంటలో కొనసాగింది. స్థానికంగా ఉన్న బీసీ హాస్టళ్లలో ఆయన బసచేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడంతో వారు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

- హాస్టళ్లలో చదివే విద్యార్థులకు తక్షణమే మెస్‌చార్జీలు పెంచాలని ఆయన కోరారు. విద్యార్థులకు నాసీరకమైన భోజనం పెడుతున్నారని ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.
- మూడేళ్ల నుంచి విద్యార్థులకు స్కాల్‌షిప్‌లు ఇవ్వకుండా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, నాయకులు తాటికొండ విక్రమ్‌గౌడ్, గొడుగు మహేష్‌యాదవ్, లింగం గౌడ్, నాగరాజుగౌడ్, రాజు, ప్రణయ్ తదితరులున్నారు.

ఆర్. కృష్ణయ్యను కలిసిన బీసీ సంఘం నేతలు



నల్లకుంట: బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యను బీసీ సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలంతా ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. బీసీ సంఘం అధ్యక్షుడు నిరంజన్, నాయకులు అశోక్, సతీష్‌ముదిరాజ్, గోపికృష్ణ, వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్, సతీష్, హరీష్, నరేందర్, అనిల్ తదితరులున్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి



ముదిరాజ్ సేవా సమితి అధ్యక్షుడు సురేందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తదితరులు

కవాడిగూడ: ముదిరాజ్‌లకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయరంగాల్లో వారి అభివృద్ధికి రిజర్వేషన్లు అమలు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరంగా ముదిరాజ్‌లకు రావాల్సిన న్యాయమైన హక్కుల సాధనకు ముదిరాజ్‌లంతా ఐక్యంగా పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 15 శాతం ముదిరాజ్‌ల జనాభా ఉందని ×మేమెంత మాకంత¶ అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సేవా సమితి అధ్యక్షుడు సురేంద్రబాబు ముదిరాజ్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో వెనకబడిన ముదిరాజ్‌లను ఎన్నికల సమయంలో ఓటుబ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నారని ఆరోపించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్ ముదిరాజ్, ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైత్రియాదయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, సీతామహాలక్ష్మి, రాజు, నవీన్‌ముదిరాజ్, సురేష్, పుష్ప, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వీరభద్రస్వామి కల్యాణోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



సమావేశంలో పాల్గొన్న భక్తులు

కాచిగూడ: వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 22 న కాచిగూడలో నిర్వహించే వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని ఆలియాబాద్, పూల్‌బాగ్ తదితర ప్రాంతాల్లోని భక్తులు ప్రకటించారు. శనివారం స్థానిక వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన భక్తుల సమావేశంలో వారు మాట్లాడారు. స్వామివారి కల్యాణోత్సవ వేడుకల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. వీరభద్ర సేవా సమితి వ్యవస్థాపకులు అనుసూయమ్మ, వెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ లెనిన్‌బాబు, మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



నల్లకుంట: నల్లకుంటలోని స్ట్రీట్ నంబర్ 4లో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఒక్క పక్కన వంగిన దీని స్థానంలో కొత్తది ఏర్పాటు చేయించాలని విద్యుత్‌శాఖ అధికారులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు..

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పాత వీధి దీపాలను తొలగించి కొత్త బల్బులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ విభాగం సిబ్బంది బాలునాయక్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించారు. బీఆర్‌ఎస్ నేతలు శ్రీకాంత్, రాకేష్ తదితరులు పనులను పరిశీలించారు.

ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు ప్రత్యేక షెడ్యూల్

లాలాపేట: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2022-23 విద్యా సంవత్సరానికి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించేందుకు ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక షెడ్యూల్‌ను ప్రకటించినట్లు లాలాపేట శ్రీ దుర్గా హైస్కూల్లోని ఓపెన్ స్కూల్ సెంటర్ నిర్వాహకులు ఎం. నర్సింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్ లేదా శ్రీ దుర్గా హైస్కూల్‌లో నేరుగా సంప్రదించవచ్చని వివరించారు.

మంత్రి వద్దకు చర్చి పంచాయతీ!





మంత్రికి వివరిస్తున్న వీరాచారి (ఇన్‌సెట్‌లో) కోర్టు అర్డర్ ప్రతులను చూపుతున్న మరో వర్గం

చిక్కడపల్లి: హెబ్రోన్ చర్చిలోని వాస్తవాలను మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు వివరించానని చర్చి సొసైటీ ప్రధాన కార్యదర్శి రాగివీరాచారి తెలిపారు. శనివారం గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జెరుసలేం మత్తయ్య, భాస్కర్ ములకల మరికొందరు రాష్ట్ర మంత్రిని కలసి హెబ్రోన్ సొసైటీపై అవాస్తవాలను నివేదించారన్నారు. దీంతో తాము మంత్రిని కలిసి వాస్తవాలను ఆయనకు వివరించామన్నారు. హెబ్రోన్‌లో చర్చి నిర్వహణ ప్రశాంతంగా కొనసాగుతుందని దీనిని చూసి ఓర్వలేకే ఆరోపణలు చేస్తూ.. దాడులకు పాల్పడుతున్నారన్నారు. దీని గురించి మంత్రి తలసానిని కలిసి వారికి వివరించామన్నారు.

ట్రస్టు సభ్యులు దాడులకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి

- హెబ్రోన్ చర్చికి ప్రతి ఆదివారం 2వేల నుంచి 3 వేల మంది వచ్చి ప్రార్థనలు చేస్తారని అలాంటి సందర్భంలో ట్రస్టు వారు దాడులు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై డీజీపీ, నగర సీపీ, సెంట్రల్‌జోన్ డీసీపీలకు వినతిపత్రం అందజేశామన్నారు. ప్రశాంతంగా భక్తులు ప్రార్థనలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరామని వీరాచారి తెలిపారు.

కోర్టు ఆదేశాలను పాటించాలి

చిక్కడపల్లి: హెబ్రోన్ చర్చి నిర్వహణ బాధ్యతలు హైకోర్టు తీర్పు ప్రకారం ట్రస్ట్ సభ్యులకు అప్పగించాలని భారత క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ బిషప్ భాస్కర్ ములకల, జెరుషలేం మత్తయ్యలు అన్నారు. శనివారం సాయంత్రం గాంధీనగర్‌లో వారు మాట్లాడారు. ట్రస్టు వారికి అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. గతేడాది డిసెంబర్ 23న కోర్టు అర్డర్ ప్రకారం వీరాచారి చర్చిలో ప్రవేశించడం, చర్చి విషయంలో జోక్యం చేసుకోవడం కోర్టు ధిక్కారం అవుతుందని పేర్కొన్నారు. సొసైటీ గుర్తింపు రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీ ఎప్పుడో రద్దు చేసిందని దీన్ని అతడు అడ్డదారిలో అమెండ్‌మెంట్ చేయించారని ఆరోపించారు. సుమారు 35 కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడికి చర్చిలో ఉండటానికి అర్హత లేదని చెప్పారు. హైకోర్టు ఆర్డర్ ధిక్కరించి చర్చిని నిర్వహిస్తున్న వీరాచారిని తప్పించి నిజమైన భక్తసింగ్ అనుచరులైన ట్రస్ట్ సభ్యులకు హెబ్రోన్ చర్చి బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.